


# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022






# దేనికి గర్జనలు..?

## జగన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన జనసేనాని.. ప్రశ్నలతో దాడి!

* ట్విట్టర్ వేదికగా ఆంధ్రప్రదేశ్ పాలకుల తీరును ప్రశ్నించిన శ్రీ పవన్ కళ్యాణ్
* రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై సూటి ప్రశ్నలు

శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆపలేకపోయినందుకా..? విశాఖపట్నంలోని రుషికొండను అడ్డగోలుగా ధ్వంసం చేసినందుకా ఈ పాలకుల గర్జనలు అంటూ జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా వైసీపీ ప్రభుత్వాధినేతల్ని ప్రశ్నించారు. ''దేనికి గర్జన..?'' అంటూ సోమవారం ఉదయం వరుస ట్విట్లలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలకుల తప్పిదాలను ఒక్కొక్కటిగా ఎత్తి చూపారు. ప్రభుత్వ వైఫల్యాలను, విస్మరించిన హామీలను వెల్లడించారు. పాలకుల పోకడలను శ్రీ పవన్ కళ్యాణ్ ట్విట్టర్ ద్వారా ప్రజల ముందు ఉంచారు. ట్విట్టర్ లో శ్రీ పవన్ కళ్యాణ్ సంధించిన ప్రశ్నాస్త్రాలు ఇలా ఉన్నాయి..

''విశాఖపట్నంలో ఋషికొండను అడ్డగోలుగా ధ్వంసం చేసి మీ కోసం భవనం నిర్మించుకొంటున్నందుకా? దసపల్లా భూములను మీ సన్నిహితులకు ధారాదత్తం చేసేలా ఆదేశాలు ఇచ్చినందుకా?

ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆపలేకపోయినందుకా? మత్స్యకారులకు సొంత తీరంలో వేటకు అవకాశం లేక గోవా, గుజరాత్, చెన్నె వెళ్లిపోతున్నందుకా? మూడు రాజధానులతో రాష్ట్రాన్ని ఇంకా అధోగతి పాలు చేయాటానికా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో చెప్పినదానికి భిన్నంగా చేస్తున్నందుకా?

73, 74 రాజ్యంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు కల్పించిన పూర్తిస్థాయి అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తున్నందుకా..? స్థానిక సంస్థలకు రావాల్సిన 14, 15 ఆర్థిక సంఘం నిధులను దూరం చేసినందుకా..? వికేంద్రీకరణ అంటే ఒక హైకోర్టు, కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను మూడు నగరాల్లో నెలకొల్పితే రాష్ట్రం అభివృద్ధి జరిగిపోతుంది అని నమ్మిస్తున్నందుకా..?

* విద్యార్థులు... రైతాంగం సమస్యలపై...


రోడ్లు వేయనందుకా? చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్నందుకా? సీపీఎస్ మీద మాట మార్చినందుకా? ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వనందుకా? పోలీసులకు టీఏ, డీఏలు ఇవ్వనందుకా? భర్తీ చేస్తామన్న 2.5 లక్షల ఉద్యోగాలు ఇవ్వనందుకా? పోలీసు రిక్రూట్మెంట్ చేయనందుకా? డీఎస్సీ ఊసు వదిలేసినందుకా? స్కూల్స్, ప్రభుత్వ భవనాల నుంచి ఆలయ విద్యుత్ అలంకరణ వరకూ పార్టీ రంగులు వేసుకొంటున్నందుకా? హైకోర్టుతో చీవాట్లు తిన్నందుకా? ప్రజాస్వామ్యాన్ని కులస్వామ్యంగా మార్చేసినందుకా? పాలన వైఫల్యాలు దాచుకొనేందుకు కులాల మధ్య చిచ్చు రేపినందుకా? కౌలు రైతులకు మొండి చేయి చూపించినందుకా? వ్యవసాయ రంగాన్ని వదిలేసి, సాగు మోటార్లకు మీటర్లు పెడుతున్నందుకా?


ఫీజు రీ ఎంబర్స్మెంట్ చేయనందుకా? విదేశీ విద్యా స్కీముకి పేరు మార్చి.. నిధులు ఇవ్వనందుకా..? ప్రభుత్వ పాఠశాలలు మూసేస్తున్నందుకా? విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన టీచర్లతో మరుగు దొడ్ల ఫోటోలు తీయిస్తున్నందుకా? మద్యం షాపుల దగ్గర డ్యూటీలు వేసినందుకా?

* గంజాయిలో నంబర్ వన్... 'మద్య నిషేధం' అద్భుతం

విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచేసినందుకా? ప్రజలు కోరిన మీదటే ఛార్జీలు పెంచామని చెప్పుకొన్నందుకా? అందమైన అరకు పేరును కాస్తా గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మార్చేసినందుకా? గంజాయి కేసుల్లో రాష్ట్రాన్ని ఒకటో స్థానంలో నిలిపినందుకా? కాలుష్యకారక పరిశ్రమలు బంగాళాఖాతంలో కలిపేస్తానని చెప్పి ముద్దులుపెట్టి... ఇప్పుడు ఆ పరిశ్రమలకు రిబ్బన్లు కట్ చేస్తున్నందుకా? శేషాచలం అడవుల్లో ఎర్రచందనం నరికేసి అక్రమ రవాణా చేస్తున్నందుకా? మడ అడవులు ధ్వంసం చేసేస్తున్నందుకా? గ్రామ పంచాయతీల నిధులు మళ్లించేసినందుకా? మా పంచాయతీ నిధులు మాకు ఇవ్వండి అని అడిగిన సర్పంచులను అరెస్టులు చేస్తున్నందుకా? వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నందుకా? ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కోర్టుల చుట్టూ తిప్పుతున్నందుకా? పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయలేకపోయినందుకా? నిర్వాసితులను గాలికొదిలేసినందుకా? కక్ష సాధింపు రాజకీయాలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నందుకా? పోలీసు వ్యవస్థ చేతులు కట్టేసినందుకా? ఇసుకను అడ్డగోలు దోచుకొంటున్నందుకా? ఈ దోపిడీ కోసమే స్పెషల్ పాలసీ చేసుకున్నందుకా? మట్టి కూడా తినేస్తున్నందుకా?


151 మంది ఎమ్మెల్యేలు, 22మంది లోక్ సభ సభ్యులు, 9మంది రాజ్యసభ సభ్యుల బలంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాల్సింది కాస్తా అప్పుల బాట పట్టించినందుకా? 'సంపూర్ణ మద్య నిషేధం' అద్భుతంగా అమలు చేస్తున్నందుకా? 'మద్య నిషేధం' ద్వారా ఏటా రూ.22 వేల కోట్లు సంపాదిస్తున్నందుకా? 'మద్య నిషేధ' ఆదాయం హామీగా రూ.8 వేల కోట్లు అప్పు తెచ్చినందుకా?'' దేనికి గర్జనలు అంటూ శ్రీ పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వ పాలన వైఫల్యాలను వరుసగా ట్విట్టర్ లో ఎండగట్టారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022




పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

## నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe Paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi


ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
Google Play App Store





శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022




# 15వ తేదీ నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన



★ 16న ఉత్తరాంధ్ర జిల్లాల జనవాణి కార్యక్రమం

శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఈ నెల 15వ తేదీ నుంచి మూడు రోజులపాటు ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నాయకులతో, పార్టీ వాలంటీర్లతో సమావేశమవుతున్నారు. 16వ తేదీన విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆయా జిల్లాల నుంచి ప్రజా సమస్యలపై వచ్చే వినతులను శ్రీ పవన్ కళ్యాణ్ స్వీకరిస్తారు. 15, 16, 17 తేదీల్లో ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నాయకులతో సమావేశమవుతారు. ఈ సమావేశాల్లో పార్టీ నాయకులకు, శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు.



# ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం జనసేనకు కొండంత బలం

★ 'నా సేన కోసం.. నా వంతు..' సమీక్ష సమావేశంలో శ్రీ కొణిదెల నాగబాబు గారు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ పటిష్టత కోసం ప్రజలు స్వచ్ఛదంగా భాగస్వామ్యం అవుతూ, పార్టీ చేపడుతున్న ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న విధానం పార్టీకి కొండంత బలంగా రూపుదిద్దుకుంటోందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బొంగునూరు మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 'నా సేన కోసం.. నా వంతు..' కమిటీ సమీక్ష సమావేశంలో శ్రీ నాగబాబు మాట్లాడారు. నా సేన కోసం.. నా వంతు.. కార్యక్రమం కోసం పార్టీ నియమించిన కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పని చేస్తూ కార్యక్రమం విజయవంతం చేస్తున్న ప్రతీ ఒక్కరినీ పేరు పేరునా అభినందించారు. ముమ్మందు ఈ కార్యక్రమం నిర్వహణకు అవసరమైన సూచనలు స్వీకరిస్తూ, కమిటీ బాధ్యతలను విస్తరించే అంశాలను గురించి చర్చించారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ కి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి లభిస్తోన్న మద్దతు వెల కట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోశాధికారి శ్రీ ఎ.వి. రత్నం, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ అర్హం ఖాన్, పార్టీ నాయకులు శ్రీ తాళ్లూరి రామ్, శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శ్రీ జిలానీ, శ్రీ టి.సి.వరుణ్, శ్రీమతి రాయపాటి అరుణ, శ్రీమతి రుక్మిణీ కోట, శ్రీ మల్నీడి బాబీ, శ్రీ తిప్పల రమణా రెడ్డి, శ్రీ గిరడా అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

★ రాజానగరం నుంచి రూ. 3.12 లక్షల విరాళం

శ్రీ బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి బత్తుల వెంకట లక్ష్మీలు రాజానగరం నియోజకవర్గం నుంచి సమష్టిగా సేకరించిన రూ. 3.12 లక్షల విరాళం డి. డి. రూపంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా జనసేన పార్టీకి విరాళంగా అందజేశారు.

★ అనంతపురం నుంచి రూ. 2 లక్షల విరాళం

అనంతపురం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పత్తి చంద్ర శేఖర్ రూ.లక్ష, శ్రీ మంజునాథ గౌడ్ రూ. లక్ష డి.డి . రూపంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా జనసేన పార్టీకి విరాళంగా అందజేశారు.

★ రాజంపేట నుంచి రూ. 2 లక్షల విరాళం

రాజంపేట నియోజకవర్గం నుంచి రూ. 2 లక్షలు డి.డి.రూపంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా జనసేన పార్టీకి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.రజిత, పి.శ్రీనివాస్, భాస్కర్ పంతులు, రెడ్డి రాణి, హేమంత్, శివ, చెంగల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై కలెక్టరుకు వినతిపత్రమిచ్చిన శ్రీమతి కాంతిశ్రీ




శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, లావేరు గ్రామపంచాయతీ నుంచి రైతులు మరియు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి కాంతిశ్రీ కలెక్టర్ ఆఫీసుకు వెళ్ళి వినతపత్రం ఇవ్వడం జరిగింది. గత 10 రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా మొక్కజొన్న మరియు ప్రతి ఇతర పంటలు పూర్తిగా నాశనం అయిపోయాయని మొక్కజొన్న ఎకరానికి పాతిక నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి అవ్వగా పెట్టుబడి డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వివరించారు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ రైతులకు చెప్పడం జరిగింది. ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకురాలు కాంతిశ్రీ మాట్లాడుతూ రైతులకు మేలు జరిగేలా చూడాలని కలెక్టర్ కి చెప్పడం జరిగిందని దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022






## దేవిక కుటుంబాన్ని పరామర్శించిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా కాండ్రేగుల కూరాడ మధ్య రహదారిలో ఇటీవల ప్రేమోన్మాది.. దేవిక అనే అమ్మాయిని హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించి, నేడు గంగవరం గ్రామంలో ఉన్న దేవిక తల్లిదండ్రులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెలుబంట్ల సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శిరంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో దసపల్ల భూముల పరిరక్షణ కొరకై మహాధర్నా

శతఘ్ని న్యూస్: విశాఖపట్నం నగరంలో గల విలువైన దసపల్ల భూములు అన్యాక్రాంతం అయ్యేవిధంగా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జనసేన పార్టీ – విశాఖపట్నం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పెద్దలు ఈ భూములను చేజిక్కించుకొనుట కొరకు చేస్తున్న చర్యలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్, పీఏసీ సభ్యులు మరియు గాజువాక నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కోన తాతారావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివదత్, నియోజకవర్గ ఇన్చార్జులు పివిఎస్ఎన్ రాజు, శ్రీమతి పసుపులేటి ఉషా కిరణ్, సందీప్ పంచకర్ల, పీల రామకృష్ణ, ముగి శ్రీనివాసరావు, జీవీఎంసీ కార్పొరేటర్లు దల్లి గోవింద రెడ్డి, పీతల మూర్తి యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర క్రౌడ్ ఫండింగ్ మెంబర్ తిప్పల రమణారెడ్డి, గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు జీవీఎంసీ వార్డ్ ఇన్చార్జిలు కర్రం కనకారావు, గవర సోమశేఖర్ రావు, కాద శ్రీను, కోన చిన అప్పారావు, ఆర్మీ గోవింద్, మమ్మును మురళి, సంద్రాన భాస్కర్, వీరమహిళలు శ్రీమతి కర్రం కళావతి, శ్రీమతి రామలక్ష్మి, శ్రీమతి మురళి దేవి, శ్రీమతి జ్యోతి రెడ్డి, శ్రీమతి షాలిని, శ్రీమతి సన్నీ లక్ష్మి, జనసేన నాయకులు గుంటూరు మూర్తి, మజ్జి వినోద్, విందులు వెంకటరమణ, గలకోటి సోమన్న, రామారావు, బంగారు రాజు, మల్లెపూలు మురళి, ముసలయ్య, సత్యనారాయణ, పి వసంత, మేడిశెట్టి విజయ్, కిలాడి నాయుడు, రవీంద్ర, వీరబాబు జనసైనికులు, వీరమహిళలు మరియు వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

















## జనంకోసం జనసేన 316వ రోజు

### వనరక్షణలో భాగంగా 700 మొక్కల పంపిణీ

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనంకోసం జనసేన 316వ రోజులో భాగంగా జనసేన వనరక్షణ మొక్కల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర ఆధ్వర్యంలో గోకవరం మండలం, కొత్తపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం 700 మొక్కలు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 77595 మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గండేపల్లి మండల సంయుక్త కార్యదర్శి కారుకొండ విజయ్ కుమార్, కొత్తపల్లి నుండి గ్రామ అధ్యక్షులు సోలా అంజిబాబు, పువ్వల శ్రీదేవి, వేముల దేవి, వేముల రమణ మూర్తి, మాదారపు ధర్మేంద్ర, మాదారపు విక్రమ్, వనుం నరేష్, గౌతు జయశంకర్, నాయుడు ఈశ్వర్, గోపీసెట్టి వీరబాబు, పువ్వల రాజు, గాదం సూరి, పువ్వల హిమవీర్, వనం ప్రదీప్, మాదారపు బాల సుబ్రహ్మణ్యం, వేముల సురేష్, గాదం సూర్య శివ, దిండి వెంకటేశ్వరరావు, కామరాజుపేట నుండి జాజుల అశోక్, గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లభశెట్టి నాని, బూరుగుపూడి నుండి కోడి గంగాధర్ లకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర కృతజ్ఞతలు తెలియజేసారు. జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తపల్లి గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన పువ్వల శ్రీదేవి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర కృతజ్ఞతలు తెలియజేసారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022


## మునిపల్లి గ్రామంలో 10వ విడత జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: నిడదవోలు నియోజకవర్గం, నిడదవోలు మండలం, మునిపల్లి గ్రామంలో 10వ విడత జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిడదవోలు మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం ఆధ్వర్యంలో మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం జనసేన పార్టీ ఇంఛార్జి ముక్కా శ్రీనివాస్ హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పెండ్యాల ఎంపీటీసీ ఇంద్ర గౌడ్, ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు సత్తిబాబు, మూర్తి, పూర్ణ మేడ, కస్తూరి వెంకట సుబ్బారావు, దిద్దే రాజు సావరం జనసేన నాయకులు నార్నీ తాతజీ మరియు మండల నాయకులు, నియోజకవర్గ జనసేన నాయకులు మరియు మునిపల్లి గ్రామ జనసేన నాయకులు, జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## దేవిక కుటుంబాన్ని పరామర్శించిన పోలిశెట్టి చంద్రశేఖర్


శతఘ్ని న్యూస్: రామచంద్రపురం నియోజకవర్గం, కె గంగవరం మండలం, గంగవరం గ్రామానికి చెందిన కాదా దేవిక ప్రేమోన్మాది గుబ్బల వెంకట సూర్యనారాయణ చేతిలో హత్య కావడం బాధాకరం. వారి కుటుంబ సభ్యులను రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ పరామర్శించడం జరిగింది. ఇలాంటి నేరాలు చేస్తున్న నేరస్తులకు ప్రభుత్వం కఠిన శిక్షలు అమలు చేయవలసిందిగా, దిశా చట్టాలు ఏర్పడినా సరే ఇటువంటి నేరస్థులకు శిక్షలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని మరలా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని పోలిశెట్టి చంద్రశేఖర్ కోరడం జరిగింది. జనసేన పార్టీ రాష్ట్ర వీర మహిళలు, జిల్లా కార్యదర్శులు, మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, తదితర జనసైనికులు సోమవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది.



## కుప్పంలో 'నా సేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: కుప్పం నియోజకవర్గం, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ సూచనలతో, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ డా. మద్దినేని వెంకటరమణ పర్యవేక్షణలో శనివారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శాంతిపురం పరిసర ప్రాంతాలలో నా సేన కోసం నా వంతు కార్యక్రమాన్ని కుప్పం నియోజకవర్గం జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి వేణు, నియోజకవర్గ సమన్వయకర్త అరుణ్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, హరి, సంపత్, ఎ చంద్రశేఖర్ మరియు జనసైనికులు పాలొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.




## గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన 21వ రోజు

శతఘ్ని న్యూస్: పాలకొండ, పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గఒ, వీరఘట్టం మండలం 21వ రోజు గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన కార్యక్రమంలో భాగంగా వీరఘట్టం మండల కేంద్రంతో పాటు వివిధ పంచాయతీలలో ఉన్న ప్రభుత్వం కార్యాలయలు సందర్శించిన జనసైనికులు. ఈ సందర్భంగా మత్స పుండరీకం మాట్లాడుతూ వీరఘట్టం మండలంలోని ప్రభుత్వం కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ఐ.సి.డి.ఎస్, విద్యుత్ ఉప కేంద్ర, వ్యవసాయ శాఖ కార్యాలయం, తుడి, చిట్టపుడి వలసలో పశువైద్య శాలల పునాదులు బీటలు వారాయి. ఆర్.టి.సి బస్ స్టాప్ లేక ప్రయాణీకులు రోడ్ ప్రక్కన వేచి ఉండవలసి వస్తుంది. ప్రభుత్వం డిగ్రీ కళాశాల తరగతి గదులు లేక జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. డిగ్రీ కళాశాలకు పక్క భవనం నిర్మాణం చేపట్టాలని జనసేన పార్టీ తరుపున కోరుతున్నామని అన్నారు. జనసేన జాని మాట్లాడుతూ చాలా గ్రామలలో స్మశానవాటికలకు రహదారులు లేవు, మండల కేంద్రానికి వివిధ పనులు నిమిత్తం వచ్చు ప్రజలు సులబ్ కంప్లెక్ లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్.టి.సి బస్ కంప్లెక్ నిర్మాణం చేపట్టాలని, మండల కేంద్రంలో చేపట్టిన రోడ్ విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మండల పరిధిలోని గ్రామీణ రహదారులు బాగుచేయాలని కోరారు. కురుపాం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు తాడేల శ్రీరాం నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం కార్యాలయాలు వర్షాలకు శ్లాబ్లు పెచ్చులు ఊడుతున్నాయి, వర్షం నీరు గోడలద్వారా నీరు చిమ్ముతున్నాయి, కార్యాలయాలలోకి వర్షం నీరు చేరుతుంది. ప్రభుత్వం కార్యాలయాల నిర్మాణం లో అధికారులు పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో ప్రభుత్వం కార్యాలయాలు కాలం చెల్లక ముందే భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రజాధనం వృధా చేస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రతి జనసైనికుడు ఆకుంటదీక్షతో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణేన సాయి పవన్, శంకర్రావులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022




## ఎన్.కొత్తపల్లి గ్రామంలో జనంలోకి జనసేన



శతఘ్ని న్యూస్: అమలాపురం, జనంలోకి జనసేన కార్యక్రమం సోమవారం ఉప్పలగుప్తం మండలం, గాడవిల్లి, ఎన్.కొత్తపల్లి, చల్లపల్లి గ్రామాలలో నిర్వహించడం జరిగింది. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా అమలాపురం పార్లమెంట్ నాయకులు డి.ఎం.ఆర్ శేఖర్ స్థానిక సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ రానున్న రోజులలో అధికారంలోకి రాబోతుందని మీ యొక్క సమస్యలు తీరుతాయని మీరందరు జనసేన పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు, క్రియాశీలక నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు, వీర మహిళలు, అగ్నికుల క్షత్రియ నాయకులు మరియు జనసైనికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.





## జివిఎంసి కమిషనర్ రాజబాబుని కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పెందుర్తి, జివిఎంసి కమిషనర్ రాజబాబుని కలిసి పెందుర్తి నియోజకవర్గంలోని చిన్నముసిడివాడ కూడలి నుండి శారదా పీఠం వెళ్లే ప్రధాన రహదారి విస్తరణలో అధికార అలసత్వం మరియు దుర్వినియోగం జరుగుతుందని దానిపై తగు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మరియు 95, 96, 97 వ వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అసంపూర్తిగా వదిలేయడం వల్ల ప్రజలు రోజువారి జీవితంలో తీవ్రమైన ఇక్కట్లకు గురవుతున్నారు అన్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అంతేకాక త్వరితగతిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గౌరవ కమిషనర్ అభ్యర్థించి, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త తమ్మిరెడ్డి శివ శంకర్ మరియు డాక్టర్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి, పెందుర్తి నియోజకవర్గ నాయకులు శానాపతి సోమశేఖర్ పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన నలిశెట్టి శ్రీధర్

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గం, సుమారు రెండు నెలల క్రితం ఏ.ఎస్. పేట మండలం, పెద్ద అబ్బీపురం గ్రామంలో నాలుగు సంవత్సరాల వయసుగల 96 మామిడి చెట్లను నరికి వేయడం జరిగింది. అంతేకాక రెండు వ్యవసాయ బోర్లను ధ్వంసం చేయడం జరిగింది. ఈ అమానుష చర్యను ఖండిస్తూ ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బి.ఎస్.ఆర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. రాస్తారోకో సమయంలో స్థానిక పోలీసు అధికారులు వచ్చి, వారం రోజుల లోపల నిందితులను అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని తిరుపతిలో జరిగిన జనసేన పార్టీకి సంబంధించిన జనవాణి కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తెలియజేయడం జరిగింది. అధ్యక్షుల వారు వెంటనే తీవ్రంగా స్పందించి ఈ విషయాన్ని రాష్ట్ర డి.జి.పికి రాతపూర్వకంగా తెలియజేసి బాధితులకు న్యాయం చేయాలని, నిందితులను శిక్షించాలని కోరడం జరిగింది. ఈ సంఘటన జరిగి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు పోలీస్ అధికారులు ఎవరిని అరెస్టు చేయడం జరగలేదు. ఈ నిర్లక్ష్యానికి నిరసనగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆత్మకూరు జనసేన పార్టీ కార్యాలయంలో బాధితులతో మరియు జనసైనికులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు సోమవారం నుండి కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేసే వరకు ఈ నిరాహార దీక్షను కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురేంద్ర, వంశీ, చంద్ర, తిరుమల, పవన్, నాగరాజు, భాను వేణు, అనిల్, హజరత్ మరియు బాధిత రైతులు ఇమ్మిడిశెట్టి వెంకయ్య, ఊస వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




## రేషన్ కార్డులో గుర్తు తెలియని వ్యక్తిని తొలిగించాలని అధికారులకి విజ్ఞప్తి!!



**పట్టించుకోని అధికారులు.**
**సమస్య పరిష్కారం దిశగా తీసుకువెళ్లిన జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు**

శతఘ్ని న్యూస్: పాలకొండ మండలం గరుగుబిల్లి గ్రామానికి చెందిన ఎఫ్.పి.షాపు నంబర్:56 బొమ్మలి రేయమ్మ వైఫ్ ఆఫ్ లేటు బొమ్మలి పాపారావు రేషన్ కార్డు యందు కోటబొమ్మలి ప్రాంతానికి చెందిన గవర్నమెంట్ ఉద్యోగరాలు ఈ కార్డులో అధికారుల తప్పిదం వల్ల యాడ్ అవ్వడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి తొలగించండి మాకు గవర్నమెంట్ కి సంబంధించిన రేషన్ దగ్గర నుండి ఉచిత పథకాల వరకు ఏ ఒక్కటీ అందట్లేదని మండల అధికారులు దగ్గర నుండి జిల్లా కలెక్టర్ దగ్గరకు మరియు ప్రస్తుత మన్యం పార్వతీపురం జిల్లా కలెక్టర్ వరకు మొరపెట్టుకొని రేషన్ కార్డులో యాడ్ అయిన వ్యక్తిని తొలగించండి అంటూ వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. అయినా ఏ అధికారులు పట్టించుకోలేదు. ఈ సమస్య స్థానిక పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి మండల అధికారులు ఎంపిడివో డొంక త్రినాధరావుని కలిసి విషయాన్ని తెలియచేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022





## స్పందనలో కలెక్టరుకు వినతిపత్రమిచ్చిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: విజయవాడ, రాజరాజేశ్వరి పేట ఇళ్ల పట్టాల సమస్యపై కలెక్టర్ ఢిల్లీ రావుని స్పందన ప్రభుత్వ కార్యక్రమంలో కలిసి వినతిపత్రం సమర్పించిన జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, ఆర్ఆర్ పేట ఇళ్ళ పట్టాల బాధిత సంఘం అధ్యక్షులు జాఫర్ సాదిక్, 56 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పిల్లా వంశీ మరియు జనసేన పార్టీ నాయకురాలు షేక్ షాహీన. ఈ సందర్భంగా కలెక్టర్ తో మహేష్ మరియు జాఫర్ సాదిక్ మాట్లాడుతూ ఆర్ఆర్ పేట వాసులపై రైల్వే అధికారులు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని, రైల్వే శాఖకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయిస్తే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అందుకు కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి ప్రత్యేకంగా ఈ సమస్యపై దృష్టి సారించి న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగింది.

## మైలవరం మండలంలో జనసేనపార్టీ రచ్చబండ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: మైలవరం, జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పోరాటనగర్, వెదురుబిడెం, చంద్రాల గ్రామపంచాయతీలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేనపార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ గ్రామ గ్రామాన బలపడుతుందని, ప్రజలంతా ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన పార్టీకి ఓటు వేయాలని ఎదురుచూస్తున్నారని, 2024 ఎన్నికల్లో జనసేన గెలుపే లక్ష్యంగా మీరంతా మద్దతు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ రోజుల్లో ఏ రాజకీయ నాయకుడు కూడా తన సొంత కష్టార్జితాన్ని డబ్బును పలు సేవా కార్యక్రమాలు ఉపయోగించటం లేదని, అలాంటిది పవన్ కళ్యాణ్ కౌలు రైతులను దృష్టిలో ఉంచుకొని, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు చొప్పున 30 కోట్ల రూపాయలతో మూడు వేల మంది కౌలు రైతులు తన సొంత డబ్బులు ఇస్తున్నారని, ఇలాంటి నిజాయితీగల నాయకులను ప్రజలు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఈ ఆంధ్రప్రదేశ్ కేవలం రెండు కుటుంబాలకు పరిమితం అయిపోయిందని, అభివృద్ధి అణగారిపోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ జనసేనపార్టీ గ్రామస్థాయిలో బలపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు పలు సమస్యలను గాంధీ దృష్టికి తీసుకురావడం జరిగింది. జనసేనపార్టీ మీకు అండగా ఉంటుందని, సమస్యలపైన పోరాటమే జనసేన ఎజెండా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కృష్ణాజిల్లా ప్రోగ్రాంకమిటీ మెంబర్ పురమా సతీష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు పడిగెల ఉదయ్, మండల ప్రధానకార్యదర్శులు పొన్నూరు విజయ్, చంద్రాల మురళీకృష్ణ, భూక్య చిరంజీవి, మండల కార్యదర్శి ఆకుతోట ఈశ్వర్, స్థానిక నాయకులు పాల్ రాజ్, గుణదల నాగయ్య మరియు జనసైనికులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కెల్ల జయలక్ష్మి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

శతఘ్ని న్యూస్: రాజమండ్రి, శ్రీమతి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ ఆశయాలతో ప్రతి శనివారం, రాజమండ్రి పుష్కరాలరేవు వద్ద పేదలకు అన్నదానం చేస్తున్నటువంటి జనసేన టౌన్ సెక్రటరీ కెల్ల జయలక్ష్మి ఈ శనివారం కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## అమ్మానాన్న వృద్ధాశ్రమంలో పండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ



శతఘ్ని న్యూస్: మైలవరం, గాడ్ ఫాదర్ చిత్రం ఘనవిజయం సాధించిన సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామంలోని అమ్మానాన్న వృద్ధాశ్రమంలో పండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా మెగా ఫ్యాన్స్ కోఆర్డినేటింగ్ నెంబర్ అయినా శ్రీ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తేజ పోలిశెట్టి అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ కూడా విడుదల చేయడం జరిగింది.


## పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యపై స్పందనలో ఫిర్యాదు చేసిన జనసేన

శతఘ్ని న్యూస్: నందిగామ, మండలంలోని పేరకలపాడు గ్రామంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యపై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాసరావు, తహసిల్దార్ వి రాజకుమారిలకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నాయిని సతీష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, గ్రామంలో డ్రైనేజీ సదుపాయం లేక వర్షపునీరు కాలవలో చేరి రోడ్లపై నిలిచిపోతూ దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. పలుమార్లు గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా విన్నవించుకున్నప్పటికీ తాత్కాలికంగా పనులు చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపించడం లేదని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ ప్రాంతాలలో సమస్య ఎక్కువగా ఉందని కొన్ని పర్యాయాలు కాలువలలో ఉన్న మంచినీటి పైప్లైన్ కారణంగా మంచినీళ్లు సరఫరా సమయంలో మురికి నీరు సరఫరా అవుతున్నాయని వాపోయారు. మునుముందు సమస్య జఠిలమై అంటువాదులు సోకే అవకాశం ఉంది కావున ప్రజా సంక్షేమం కోసం పేరకలపాడు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టవలసిందిగా కంచికచర్ల జనసేన పార్టీ తరపున కోరుతున్నట్లు సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ సురేష్, జగ్రిపోతుల చంటిబాబు, పుప్పాల వేణుగోపాల్, మండల కార్యదర్శి కొటారు దేవేంద్ర, కంభంపాటి తిరుమలరావు, కుర్రా నాని, కటకం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022




# 3 సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికైన ఆళ్ళనాని చేసిన అభివృద్ధి ఏంటి?




శతఘ్ని న్యూస్: ఏలూరు,గత 3 సంవత్సరాల కాలంలో ఏలూరు నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధి శూన్యం. ఒక ప్రక్కన వర్షాలతో రోడ్లు జలమయం అవుతుంటే మరో ప్రక్కన శిధిలావస్థలో ఉన్న రహదారులను చూస్తుంటే వాహనదారులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. ఇవన్నీ తెలిసి కూడా కళ్ళు ఉండి గుడ్డి వాడిలాగా ఏలూరు శాసనసభ్యులు ఆళ్ళనాని పరిపాలన సాగిస్తున్నారు. డిప్యూటీ సీఎంగా ఉన్న మీరు ఏలూరులో ఎన్నో పరిశ్రమలు రాబట్టాల్సింది పోయి ఉన్న ఒక్క జూట్ మిల్లును కూడా మూత పడేలా చేశారు. మీకు ఓటు వేసినందుకు ఏలూరు ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారు. ఫిల్ హౌస్ పేటలో శనివారం నాడు రహదారుల నిమిత్తం ఆందోళన చేసిన అనంతరమే హుటాహుటిన కంటి తుడుపు చర్యగా తాత్కాలిక మరమ్మత్తుల పని చేశారు. రాత్రి కురిసిన వర్షానికి మరలా యధావిధంగా ఆ ప్రాంతంలో ఉన్న రోడ్లు తయారయ్యాయి. 526 కోట్ల రూపాయల పెట్టి ఏలూరు నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ పెట్టి కట్టిస్తామని 30 ఎకరాల భూసేకరణ చేస్తున్నామని శంకుస్థాపనలు చేసి పాత బస్టాండ్ డిఎమ్ఎచ్ ఆఫీస్ వద్ద ఉన్న ప్రభుత్వ ఒక ఎకరం భూమిలో హాస్పిటల్ నిర్మాణం చేయించడం దానికి అట్టహాసంగా నిర్మాణం చేయిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడానికి సమీక్ష సమావేశం నిర్వహించడం మీకు మాత్రమే చెల్లిందని రెడ్డి అప్పల నాయుడు మండిపడ్డారు. ఏలూరులో అనేక ప్రాంతాల్లో గోతులు దర్శనమిస్తున్నాయి. రోడ్డును కూడా మరమ్మత్తు చేయలేని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. వెంటనే ఈ రోడ్లకు మరమ్మతులు చేయించాలని జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా అమరావతిని ఉంచాలని అక్కడ ఉన్న రైతులు అనేక రకాల పోరాటాలు చేస్తుంటే వాళ్ళ మధ్యలో చిచ్చు పెట్టడానికి మీ పార్టీకి సంబంధించిన కొంతమంది అమరావతి రైతుల ఉద్యమాన్ని చెడగొట్టడానికి ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొట్టే ప్రక్రియగా దొంగ జేఏసీ ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని మీకు నిజంగా దమ్ము ఉంటే 3 రాజధానులపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీని రద్దు చేసి ప్రజా క్షేత్రంలో అమరావతిని రెఫరెండంగా చూపించి ఎన్నికలకు వెళ్ళే దమ్ము మీకు ఉందా అని అప్పల నాయుడు సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఏ మంత్రికైనా పదవి పోకుండా ఉండాలంటే పవన్ కళ్యాణ్ ని తిట్టడమే పనిగా పెట్టుకున్న మంత్రి రోజా పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏలూరు జనసేన పార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇకనైనా రోజా మీ నోరు అదుపులో పెట్టుకోపోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని రెడ్డి అప్పల నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

## మునగాల గ్రామంలో మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మేడ గురుదత్ ప్రసాద్



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, మునగాల గ్రామంలో మహాఅన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ కు అదే గ్రామానికి చెందిన శివ "చిరు సత్కారం" చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు మండపాక శ్రీను, రాజానగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బత్తిన వెంకన్నదొర, కోరుకొండ మండల జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ ముక్క రాంబాబు, కోరుకొండ మండల నాయకులు చదువు ముక్తేశ్వరరావు, కోరుకొండ మండల కమిటీ మెంబెర్ రాయపాటి హరి, తెలగంశెట్టి శివ, తన్నీరు తాతాజీ, గేదెల సత్తిబాబు, సాధనల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు జనసేన నాయకుల ఆర్థికసాయం

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, దర్శి మండలం, పెద్ద ఉయ్యాలవాడ గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన నాగేండ్ల రానెమ్మ కుటుంబ సభ్యులను సోమవారం దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు పరామర్శించారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి, ఐటీ విభాగం కోఆర్డినేటర్ ఉల్లి బ్రహ్మయ్య, దర్శి పట్టణ పార్టీ అధ్యక్షులు చాతరాసి కొండయ్య, నియోజకవర్గ నాయకులు పుప్పాల పాపారావు, కొండారు వెంకటేష్, పసుపులేటి ఆంజనేయులు, అంకిరెడ్డి, బాలాజీ, పి.కిరణ్, సిహెచ్ సాయితేజ, జి.చందు సోమవారం గ్రామానికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూపాయలు 15000/- ఆర్థికసాయం అందజేశారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## పలువురిని పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేనపార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ అయినాపురం పంచాయతీ మెట్లంక గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన ఎల్లమెల్లి లోకేష్ మరియు కొత్తలంక గ్రామంలో అనారోగ్యంతో బాధపడి హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయి ఇంటిదగ్గర బెడ్ రెస్ట్ తీసుకుంటున్న పోలిశెట్టి వెంకన్నలను పరామర్శించారు. వారితో జనసేన నాయకులు సానబోయిన మల్లికార్జునరావు, గోదశి పుండరీష్, జక్కంశెట్టి పండు, దూడల స్వామి, కదలి కొండ, గేదెల స్వరూప్ కుమార్, వంగ విజయ సీతారాం తదితరులు పాల్గొన్నారు.






# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022








## వైసీపీ నేతలే ప్రజల పాలిట కాలయముళ్లు

**పర్యాటక శాఖామంత్రి అంటే రాష్ట్రాన్ని వదిలిపెట్టి ప్రజాధనంతో ప్రపంచం మొత్తం తిరగటం కాదు**
**వైసీపీకి అధికారం జనసేన పెట్టిన భిక్ష**
**నాడు తెలుగుదేశం ప్రభుత్వాన్ని జనసేన ప్రశ్నించబట్టే ప్రజలు అధికార మార్పు కోరుకున్నారు**
**ఆర్నెళ్లకోసారి కూడా తాడేపల్లి ప్యాలస్ దాటని జగన్ రెడ్డే అసలైన కుంభకర్ణుడు**
**పూటకో మడమ, గడియకో మాట మడమ తిప్పిందేవరో ప్రజలకు తెలుసు**
**అసెంబ్లీ సాక్షిగా రాజధానిగా అమరావతిని వైసీపీ నేతలు ఒప్పుకోలేదా?**
**అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరిట రాక్షస క్రీడలు మొదలు పెట్టింది ఎవరు?**
**జనసేన అభివృద్ధి వికేంద్రీకరణ కోరుకుంటే వైసీపీ నేతలు అవినీతిని, అరాచకత్వాన్ని, దోపిడీని వికేంద్రీకరణ చేశారు.**
**ఉత్తుత్తి రాజీనామా డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.**
**పవన్ కళ్యాణ్ అడిగిన విధానపరమైన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే కువిమర్శలు చేస్తే సహించేది లేదు**
**పవన్ కళ్యాణ్ సీరియస్ రాజకీయాలు చేయకపోతే మీకు కలలో కూడా ఆయన నామస్మరణ ఎందుకు?**
**సొంత నియోజకవర్గంలో గడప గడపకు వెళ్లే ధైర్యం లేని మంత్రి రోజా కూడా పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం విడ్డూరం**
**వైసీపీ నేతల అధికారమదం దిగే రోజులు ఎంతోదూరంలో లేవు**
**జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి.**

శతఘ్ని న్యూస్: గుంటూరు, తమ అవినీతి , అరాచక, దోపిడీ పాలనతో రాష్ట్రాన్ని అంధకారాంధ్రప్రదేశ్ గా మార్చారని, ప్రజా కంటక పాలనతో వైసీపీ నేతలే ప్రజల పాలిట కాలయముళ్లుగా మారారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పవన్ కళ్యాణ్ పార్ట్ టైమ్ రాజకీయాలు చేస్తూ కుంభకర్ణుడులా వ్యవహరిస్తున్నారని మంత్రి రోజా చేసిన వ్యాఖ్యలపై ఆయన సోమవారం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పర్యాటక శాఖామంత్రి అంటే ప్రజాధనంతో ప్రపంచం మొత్తం పర్యటించడం కాదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రజాధనాన్ని దోచుకుంటున్న అవినీతి నేతలను నిలదీస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కుంభకర్ణుడు కాదని, అందినకాడికి దోచుకొని జనానికి భయపడి తాడేపల్లి ప్యాలస్ లో పడుకొని, ఆర్నెళ్లకోసారి బ్యారికేడ్ల మధ్య భయం భయంగా తిరిగే జగన్ రెడ్డే అసలైన కుంభకర్ణుడని విమర్శించారు. గడియకో మాట, పూటకో మడమ తిప్పుతుంది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాజధానిగా వైసీపీ నేతలు ఒప్పుకోలేదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి సొంత ఇళ్లు రాజధాని అమరావతిలోనే కట్టుకున్నాడని వైసీపీ నేతలందరూ క్యూ కట్టుకొని మరీ ప్రజల్ని మోసం చేసింది నిజం కాదా అని నిలదీశారు. దేవుడి ముందు అబద్ధాలు ఆడటానికి తెగించిన వాళ్ళకి రాష్ట్ర ప్రజల ముందు అబద్ధాలు ఆడటంలో వింతేముందన్నారు. అధికారంలోకి రాగానే వైసీపీ నేతలు మూడు రాజధానుల పేరిట కాలకూట విషపూరిత రాజకీయాలకు తెరతీసారని దుయ్యబట్టారు. విశాఖపట్నం రాజధాని అయితే అభివృద్ధి చెందేది ఉత్తరాంధ్ర ప్రజలు కాదని, వైసీపీ నాయకులని అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణను జనసేన కోరుకుందని, వైసీపీ నేతలు మాత్రం అవినీతిని, అరాచకాలను, దోపిడీని వికేంద్రీకరణ చేసారని దుయ్యబట్టారు. మొదటినుంచి రాజధాని రైతులకు అండగా నిలిచింది పవన్ కళ్యాణ్ మాత్రమేనన్నారు. ముప్పైమూడు వేల ఎకరాలు ఎలాంటి గ్యారంటీ లేకుండా ఇస్తున్నారు ఒకవేళ ప్రభుత్వం మారితే రైతుల పరిస్థితి ఏమిటంటూ రైతుల పక్షాన ధైర్యంగా, నిజాయితీగా నిలబడి ప్రశ్నించింది కూడా పవన్ కళ్యాణ్ ఒక్కడేనన్నారు. ఉత్తరాంధ్ర వైసీపీ నేతల రాజీనామా డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు పైశాచిక రాజకీయాలు చేస్తున్న వైసీపీ నేతల్ని ప్రజలు తరిమికొట్టే రోజు ఎంతో దూరంలో లేదని ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ లేవనెత్తిన విధానపరమైన అంశాలకు సమాధానం చెప్పకుండా నోటికొచ్చినట్లుగా మాట్లాడితే ఎంతటివారినైనా చూస్తూ ఊరుకోమని ఆళ్ళ హరి హెచ్చరించారు.






SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 అక్టోబర్ 2022

